నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
12 సెప్టెంబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# రాష్ట్రంలో.... దుర్మార్గపాలన..!

## ▸▸ ప్రభుత్వ తీరుపై గుంటూరులో ధ్వజమెత్తిన మాజీ సీఎం జగన్

అక్రమ కేసులో అరెస్టై గుంటూరు జిల్లా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు సంప్రదాయానికి నాంది పలుకుతున్నారు వెంటనే ఆపకుంటే, భవిష్యత్తులో మీకూ అదే గతి పడుతుందని :సీఎం చంద్రబాబుకు వైయస్ జగన్ హెచ్చరిక వరదల్లో 60 మందిని చంపిన పాపం చంద్రబాబుదే టాపిక్‌ను డైవర్ట్ చేసేందుకే నందిగం సురేష్ అరెస్ట్ నాడు సీఎంగా ఉన్న నాపై టీడీపీ ప్రతినిధి దారుణ వ్యాఖ్యలు అవి విన్న ఎవరికైనా కోపం వస్తుంది. అందుకే ఆ ఘటన తాము అధికారంలో ఉన్నా, కక్ష సాధింపులకు దిగలేదన్నారు జగన్‌ను ప్రేమించే వారు టీడీపీ ఆఫీస్ వద్ద ధర్నా చేశారునాలుగేళ్ల తర్వాత కేసులో ఇప్పుడు అక్రమ అరెస్టులు వైయస్ జగన్ ఆక్షేపణ చేశారు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విజయవాడలో విపత్తు భారీ వర్షాలు, వరదలపై ముందస్తు సమాచారం ఉంది అయినా ప్రజలను ఏ మాత్రం అప్రమత్తం చేయలేదు దీంతో నగరాన్ని అతలాకుతలం చేసిన బుడమేరు వరద అయినా నిందను మా పార్టీపై మోపుతున్న చంద్రబాబుకు వైయస్ జగన్ గుర్తు చేశారు సహాయ చర్యల్లోనూ ప్రభుత్వ ఘోర వైఫల్యం దాన్నుంచి డైవర్షన్ కోసమే బోట్ల ఢీ పై వక్రభాష్యం మేమే ఆ పని చేశామంటూ అదేపనిగా దుష్ప్రచారం నిజానికి ఆ బోట్లు టీడీపీ నాయకుల బంధువులవి అందుకు తగిన సాక్ష్యాలున్నా అబద్ధాలతో వక్రీకరణ తన తప్పులపై చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## ▸▸ అక్రమ కేసులు పెడుతున్నారు

### తప్పుడు సంప్రదాయం

రాష్ట్ర చరిత్రలో దుర్మార్గమైన, అన్యాయ పాలన కొనసాగుతోందని, గతంలో ఏనాడూ ఇంత దారుణంగా లేదని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. దాడులు, ఆస్తుల విధ్వంసం, అక్రమ కేసులు, అరెస్టులతో తప్పుడు సంప్రదాయానికి నాంది పలుకుతున్న చంద్రబాబు, ఇకనైనా వాటన్నింటినీ ఆపాలని, లేకపోతే వారికీ అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదన్న ఆయన, ఇప్పుడు వారు వేస్తున్న ఈ బీజం సునామీ అవుతుందని, రేప్పొద్దున వారంతా ఇదే జైలులో ఉంటారని తేల్చి చెప్పారు.

**టాపిక్ డైవర్షన్ పాలిటిక్స్:** విజయవాడ వరదల్లో 60 మందిని చంపిన పాపం పూర్తిగా సీఎం చంద్రబాబుదే అన్న వైయస్ జగన్, ఆ టాపిక్‌ను

మిగతా 3లో..

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించాలి

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆపదలో ఉన్నవారికి సాటి మనుషులుగా మన ఆపన్న హస్తము అందించినప్పుడే మన జన్మకు సార్ధకమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం సుమారు 15 లక్షలు విలువ చేసే నిత్యవసరాలు, ఔషధాలు దుప్పట్లు తీసుకెళ్లే వాహనానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లా డుతూ... ఈరోజు ఒక పిలుపుతో విజయవాడ వరద బాధితుల కోసం పశ్చిమ నియోజకవర్గం నుండి అనేకమంది దాతలు తరలివచ్చి వారికి అండగా నిలబడ్డారు. దాతలు ఇచ్చిన నిత్యవసరాలు, ఔషధాలు చీరలు,దుప్పట్లు మొదలగునవి ఒక వాహనంలో నింపి విజయవాడలో ఇంకా వరదలో ఉన్న బాధితుల కోసం, నేరుగా పార్టీ నేతలతో కలిసి వెళ్ళి వారికి పంపిణీ చేయబోతున్నాము. ఇలా ఆపత్కర సమయాల్లో అందరం చెయ్యి చెయ్యి కలిపి సహాయం చేస్తే సాటివారిని కష్టాల్లో నుండి బయట పడవేయగలుగుతాము. ఇంతటి భారీ సహాయానికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ములకా సత్యవాణి రెడ్డి, ముత్తినేని రాజేష్, దళవాయి కిషోర్, కామినేని చంద్ర, షాహిద్ బాబు,చింతకాయల వెంకట సాయి, శివలీల, నేపాక పద్మ, మీనాక్షి, నంది సరస్వతి,పంచుమర్తి కల్పన, పేరం అనిత, కంచర్ల సాంబశివరావు,అడపా బాబు, చాంద్, ఖర్జూర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దైవారాధన జీవితంలో ఒక భాగం కావాలి

..2లో..

## అప్రమత్తతతోనే ఆరోగ్యం

..3లో..

## ప్రభుత్వ భూమిలో వేసేయి పాగా

### దర్పంగా అక్రమ ఇల్లు నిర్మాణం అనుమతులు అవసరం లేదు



**మంగళగిరి మేజర్ న్యూస్:** అమరావతి రాజధాని సి ఆర్ డి ఏ నిషేధిత భూమి ఐనా మంగళగిరి మండలం నవులూరు రాజీవ్ నగర్ సర్వే నెంబర్ 224, ప్రభుత్వ భూమిలో ఆక్రమంగా అనుమతులు లేకుండా ఇటీవల భారీ భవనం నిర్మించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్ధ అధికారులు ఇంటి పన్ను ఎలా ఇచ్చారు అనేది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాజధాని ప్రాంతంకు చెందిన వివాదాస్పదమైన మాజీ ప్రజా ప్రతినిధి కి చెందిన బినామీ కట్టడం గా గుసగుసలు వినిపిస్తున్నాయి. మిగులు భూమి అతని పీ ఏ అధీనంలో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ చివరి పాలన కాలం లో నిర్మాణం జరుగగా అనుమతులు లేని భవనం కట్టడం కు ఇంటి పన్ను కూటమి ప్రభుత్వంలో రావటం కొసమెరుపు. కార్పొరేషన్ అధికారులు అక్రమ భవనం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మైనర్లకు వివాహాలు జరిపిస్తున్న పాస్టర్



**తెనాలిక్రైమ్, మేజర్ న్యూస్:** మండలంలోని కొలకలూరు బీసీ కాలనీ నందు అర్ధరాత్రి మైనర్ బాలుడు మైనర్ బాలికకు చట్ట వ్యతిరేకంగా వివాహం చేయుటకు కొందరు పెద్దలు సిద్ధమయ్యారు. చట్టం అంటే వీరికి లెక్కలేదు ఈ కార్యక్రమానికి ఒక పాస్టర్ మరి కొంతమంది వ్యవహరించటం చట్టనిత్యా నేరమని ప్రజలు అంటున్నారు. ఇదే రీతిలో కొనసాగితే బాల్యవివాహాలు మరలా ప్రారంభమై సమాజంలో విలువలు దేశారిపోతాయని కొందరు ఆరోపిస్తున్నారు. తక్షణమే పోలీసు వారి దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## గర్భిణీలకు, పౌష్టికాహారాన్నివ్వాలి: ఐ.సి.డి.ఎస్



**తెనాలి రూరల్ న్యూస్ :** సెప్టంబరులో పోషణ మాసోత్సవ సందర్భంగా తల్లులు,గర్భిణులు పసిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని ప్రైమరీ హెల్త్ డాక్టర్ సుబ్బారావు అన్నారు. బుధవారం తెనాలి మండలం కొలకలూరులో జరిగిన పౌష్టికా హార కార్యక్రమంలో గ్రామంలోని పౌష్టికాహారం, అవసరమైన వారిని గుర్తించి వారందరికి పౌష్టికాహారాన్ని సరఫరా చేశారు, ఈ కార్యక్రమానికి ఐ. సి డి యస్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డా॥ఎసునీత ఆదేశాల అనుసరించి ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, హిమబిందు, గ్రామ సూపర్వైజరు సరోజని ,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిల్వనీరే దోమలకు ఆవాసాలు



**తెనాలి టౌన్ న్యూస్ :** వర్షాభావ ప్రభావం వల్ల, పల్లపు ప్రాంతల్లో నీరు నిల్వ ఉండుట చేత, అవి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయని, కావున ఈ దోమల నివారణలో భాగంగా 4వ డివిజన్ - 12 వ వార్డులోని డొంకరోడ్డు నందు గల నీరు నిల్వ ఉన్న ఖాళీ స్థలములలో ఆయిల్ బాల్స్ ను వేయడం జరిగినదని, పట్టణ మునిసిపల్ కమిషనర్, బండి శేషన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ బండి శేషన్న, తో పాటు, ఆరోగ్య శాఖాధికారిణి డా॥ఎకె. హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస రావు, శానిటరీ సెక్రటరీలు కె.సంధ్య, శాంతి, హావీల, ప్రవీణ్, సాగర్, చంద్రశేఖర్, ఇతర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు పై కమిటీ వేయాలి

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వక్ఫ్ ఆస్తులు అల్లా కొరకు పేద ముస్లింల అభ్యు న్నతి , అభివృద్ధి కొరకు దాతలు సహృదయంతో విరాళం ఇచ్చిన ఆస్తులని వాటిమీద ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం సరికాదని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ను అంజుమన్- ఎ - ఇస్లామియా గుంటూరు వారి తరపున తిరస్కరిస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈ బిల్లుకు కేంద్రస్థాయిలో ముగ్గురు నిపుణులచే కమిటీ వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి సూచించారని, వెంటనే కమిటీని వేసి అందరికీ ఆమోదయోగ్యంగా వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ వక్ఫ్ సవరణ బిల్లును తిరస్కరిస్తూ రేపు, ఎల్లుండి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ బిల్లును తిరస్కరిస్తూ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మద్దతు తెలుపవలసిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు . ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు సైదా , జాహిద్, రఫీ, షరీఫ్ , షౌకత్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతిక౦) మేజర్ న్యూస్:** స్థానిక ఆర్ అగ్రహారం కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆలయం దగ్గర వాసవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పందిరిలో స్వరరాగ సుధ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయని గాయకులు కె.వి సాయి బాబా శర్మ కృష్ణకుమారి బృందం తన గాత్రధారణ లొ పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ శర్మ తబలాపై షణ్ముఖ శర్మ వా జ్య సహకారం అందించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు తూను గుంట్ల నాగేశ్వరరావు బృందం కళాకారులను ఘనంగా సత్కరించారు.

# నగరంలో ప్రకటనల బోర్డుకి ఫీల్ చెల్లించాలి: కమిషన్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నగరపాలక సంస్థ అనుమతితో నగరంలో ఏర్పాటు చేసిన ప్రతి ప్రకటన బోర్డ్ నిర్దేశిత మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు చెల్లించాలని, ఫీజులు చెల్లించని, అలాగే అనుమతి లేని బోర్డ్ లను తొలగిస్తామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ ప్రణాళిక అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఫీజులు చెల్లించని, అనధికార హోర్డింగ్లు, బోర్డ్ లను, ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్రకటనల హోర్డింగ్స్ యజమానులు మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు సక్రమంగా చెల్లించాలని, లేకుంటే సదరు బోర్డ్ లను తొలగించి, ఫీజుల వసూళ్లకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు అనధికార హోర్డింగ్, ఫీజులు చెల్లించని వాటిని తొలగించారన్నారు. అనధికార బోర్డ్లు, హోర్డింగ్స్ నగరంలో ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటిని ఎప్పటికప్పుడు తొలగించడానికి పట్టణ ప్రణాళిక అధికారులు స్పెషల్ టీంను అందుబాటులో ఉంచాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. నగరంలో వార్డ్ సచివాలయాల వారిగా ప్లానింగ్ కార్యదర్శులు అనధికార, ఫీజులు చెల్లించని బోర్డ్ లను గుర్తించి, వాటిని తొలగించాలన్నారు. నగరంలో ఇష్టానుసారం రోడ్లకు అడ్డుగా ఫ్లెక్సీలు ఏర్పాటు




చేస్తున్నారని, వాటిని కూడా తొలగించాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్ల విస్తరణ చేస్తున్నామని, కొందరు రోడ్ల మీద వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం కల్గిస్తున్నారన్నారు. రోడ్, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపులో రాజీపడకూడదన్నారు. ప్రకటనల బోర్డ్ ల నిర్వహకులు తప్పనిసరిగా బకాయిలతో పాటుగా ప్రస్తుత ఏడాది డిమాండ్ కూడా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటి ప్లానర్లు అజయ్ కుమార్, మురళి, టిపిఎస్ లు సువర్ణ కుమార్, లక్ష్మణ స్వామి, టిపిబిఓలు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దైవారాధన జీవితంలో ఒక భాగం కావాలి

- **మానవ శక్తికి దైవ బలం తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చు**
- **గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** దైవారాధన అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని , ఒక మంచి ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు ఇదే అతి దగ్గరి ఆధ్యాత్మిక మార్గమని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి నేతృత్వంలో శ్రీనివాసరావుతోటలో జరుగుతున్న వినాయకచవితి వేడుకల్లో బుధవారం జరిగిన భారీ అన్నదానం కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువతను ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గర చేయటంలో వినాయకచవితిలాంటి పండుగలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. మానవ శక్తి సామర్ధ్యలకు దైవ బలం తోడైతే అద్భుతాలు సృష్టించవని గాదె వెంకటేశ్వరరావు అన్నారు . ఈ సందర్భంగా జరిగిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు మాగంటి సుధాకర్ యాదవ్, జనసేన నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, అడపా మాణిక్యాలరావులను ఉత్సవ కమిటీ సభ్యులు సాయి, బాషా, బబ్లు, సలాంలు ఘనంగా సన్మానించారు. దన్నాల శ్రీను, చట్టాల త్రినాధ్, నాజర్ వలి, వడ్డే సుబ్బారావు, రఫీ, కామేష్, , దుర్గ, దేవరశెట్టి శేఖర్, టీ సాంబ, అభినయ్, మస్తాన్ వలి,మంత్రి లోకేష్, దేవరశెట్టి శ్రీను, రఘు, చంటి, దాసరి వెంకటేశ్వరరావు, స్టూడియో బాలాజీ, , భూషయ్యా, పసుపులేటి నరసింహారావు, తాడికొండ కిషోర్, మధులాల్ , రామిశెట్టి ధరణి, సవరం రాజ్యలక్ష్మి, గోపిశెట్టి రాజశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ ఆక్రమణలను వెంటనే తొలగిస్తున్నాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** విజయవాడలో వరద ప్రభావానికి ప్రధాన కారణమైన డ్రైన్ల ఆక్రమణలను యుద్ధ ప్రాదిపదికన తొలగిస్తున్నామని, కల్వర్ట్ ల ను జెట్టింగ్ యంత్రాల ద్వారా, యంత్రాలు వెళ్లడానికి వీలు లేని చిన్న వీధుల్లో గల్ఫర్ యంత్రాలతో మెగా పారిశుధ్య పనులు చేపడుతున్నామని 62వ డివిజన్ పర్యవేక్షణ అధికారి, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ ఐఏఎస్ గారితో కలిసి 62వ డివిజన్ లోని ప్రధాన రహదారుల వెంబడి డ్రైన్ల ఆక్రమణలను 3 జెసిబిలు, చిన్న వీధుల్లో నిలిచిన బురదను 7 గల్ఫర్ యంత్రాల ద్వారా, 2 జెట్టింగ్ యంత్రాలతో కల్వర్ట్ లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ విజయవాడలోని ప్రధాన వరద నీరు పోవడానికి వీలు లేకుండా పలు ప్రాంతాల్లో డ్రైన్ల మీద ర్యాంప్ లు, ఆక్రమణలు ఏర్పాటు చేయడం వలన వరద వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అంతర్గత వీధులు చిన్నవి ఉండడం వలన జెట్టింగ్ యంత్రాలు వెళ్లడంలేదని, ఆయా వీధుల్లో గల్ఫర్ మెషిన్ల ద్వారా బురద తొలగింపు చేపడుతున్నామని తెలిపారు. విజయవాడ 62 వ డివిజన్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సంబందించి తగిన తోడ్పాటు కోసం అదనపు జెసిబిలు, జెట్టింగ్ యంత్రాలు అందించాలని నగర కమిషనర్ ధ్యాన్ చంద్ గారికి తెలియచేయగా స్పందించిన ఆయన తక్షణం డివిజన్ కి అందిస్తామని తెలిపారు.

## వరదబాధితుల సేవలో రోటరీ క్లబ్ ప్రతినిధులు



**తెనాలి మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ డిస్టిక్ 3150 ద్వారా జరుగుతున్న ఆపద్బంధు కార్యక్రమంలో భాగంగా ఈరోజు రేపల్లె మండలం పల్లెపాలెం, బొబ్బలంక గ్రామాల లోని వరద బాధితులకు, 1100/-రూపాయల ఖరీదు చేసే 400 నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ ఫాస్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె విష్ణు, రేపల్లె రూరల్ క్లబ్, పిడుగురాళ్ల క్లబ్, చీరాల క్లబ్, చీరాల ఇన్నర్ వీల్ క్లబ్, పొన్నూరు క్లబ్, పర్చూర్ క్లబ్,అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, డిస్టిక్ గవర్నర్, శివరంజని, స్వప్న, ఎం. ఎం సక్సేన,తెనాలి క్లబ్ నుండి కన్నెగంటి మురళీకృష్ణ,ఈదర వెంకట పూర్ణ చంద్, పావులూరు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగం సురేష్ పోలీస్ కస్టడీ పిటిషన్ పై ముగిసిన విచారణ.

**మంగళగిరి మేజర్ న్యూస్:** బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను పోలీస్ కస్టడీ కి ఇవ్వాలని మంగళగిరి రూరల్ పోలీసులు వేసిన పిటిషన్ పై మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. స్పెషల్ పిపి రాజేంద్ర ప్రసాద్ పోలీసుల తరుపున వాదించగా, సురేష్ తరుపున హై కోర్టు న్యాయవాది ఇషాంత్ రెడ్డి, బాజీ గంగాధర్ లు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి సురేష్ బాబు తీర్పు ఈనెల 13వ తేదీన వెలువడిఇస్తామని వాయిదా వేశారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఈ నెల 5వ తేదీన మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణకు సహకరి0చకపోవటంతో నందిగం సురేష్ ను విచారణ నిమిత్తం పోలీస్ కస్టడీ కి 8 రోజులు ఇవ్వాలని మంగళగిరి కోర్టును రూరల్ పోలీసులు ఆశ్రయించారు.

## సామజిక ఉద్యమకర్త - చాకలి ఐలమ్మ 'పాత్రలో తెనాలి యువతి



**తెనాలి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం ప్రముఖ కూచిపూడి నృత్య గురువు, తెలంగాణ నాటక అకాడమి చైర్మన్ "చాకలి ఐలమ్మ" పాత్రధారిణి శ్రీమతి అలేఖ్య పుంజల నృత్య దర్శకత్వంలో తెలంగాణ సామాజిక ఉద్యమకర్త "చాకలి ఐలమ్మ" ఉద్యమ జీవిత ఇతివృత్తాన్ని నృత్యరూపకంగా మలిచి అత్యంత అద్భుతంగా "చాకలి ఐలమ్మ" పాత్ర స్వభావాన్ని ప్రదర్శించిన "చాకలి ఐలమ్మ" నృత్యరూపకం ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, చే ,అభినందనలు,అద్భుతమైన ప్రశంసలు అందుకున్నారు... మన తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి యువనర్తకి,ఎం. ఏ కూచిపూడి నృత్యం, మరియు దూరదర్శన్ "బి " గ్రేడ్ ఆర్టిస్ట్,కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య నృత్యరూపకంలో నేను సైతం అంటూనర్తించింది....అందులో నర్తించిన కళాకారుల అందరినీ సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా అభినందించారు...

# అప్రమత్తతతోనే ఆరోగ్యం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి




**ఇటీవల ఉ జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరింది. దాంతో ఆ నీటిలో దోమలు, సూక్ష్మక్రిములు వృద్ధి చెంది వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి నేటిదినపత్రిక సూర్యతో మాట్లాడుతూ. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే రోగాలకు దూరంగా ఉండవచ్చు అని ఆమె చెబుతున్నారు అవి ఏమిటో తెలుసుకుందాం ...**

– గుంటూరు మెడికల్

### జలుబు మరియు ఫ్లూ



అత్యంత తరచుగా వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు మరియు ఫ్లూ, ఋతుపవనాలు ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పుల వల్ల ప్రేరేపించబడతాయి. జలుబు మరియు ఫ్లూ అనేవి ముక్కు, నోరు, గొంతు మరియు ఊపిరితిత్తులతో సహా ఎగువ శ్వాసకోశ వ్యవస్థ యొక్క అనారోగ్యాలు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్న వ్యక్తులు ముక్కు కారటం, గొంతు నొప్పి, నీరు కారడం, కళ్ళు, కారణమయ్యే అంటువ్యాధులకు ఎక్కువగా గురవుతారు.

### టైఫాయిడ్...

వరక్షాలంలో టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఇది సాల్మోనెల్లాటైపీ బాక్టీరియాతో వస్తుంది. కలుషిత నీరు తాగడం, కలుషిత ఆహారం తినడంతో ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

### డెంగీ..

వైరల్ ఫీవర్ మాదిరి అకస్మాత్తుగా జ్వరం వస్తుంది. పగలు కుట్టే ఎడిస్ అనే దోమలతో వస్తుంది. ఇది ఒక సాధారణ వైరస్ జ్వరం. తగ్గినట్టే అని పించి వారం, పది రోజుల్లో మళ్లీ తిరగ బెడుతుంది. తలనొప్పి, ఒంటి నొప్పి, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయి. ఒక్కోసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావంతో కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదర భాగాల చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న కురుపులు కనిపిస్తాయి. కండ్లనొప్పి, శరీరంపై చిన్న చిన్న దద్దుర్లు, జ్వరం లక్షణాలు ఉంటాయి.

### ఫైలేరియా

ఫైలేరియా క్యూలెక్స్ దోమతో వ్యాప్తి చెంది ఎవరికైనా సోకే ప్రమాదముంటుంది. తరచూ వచ్చే జ్వరం, సంకలు, గజ్జల్లో బిల్లలు కట్టడం, వెదురు పాముతో మొదలై క్రమేణా అవయవాల వాపునకు దారితీస్తుంది. ప్రత్యేకించి కాళ్లు, చేతులు, వరబీజం, జ్ఞానేంద్రియాలు పాడవ్వడం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు.

### ప్రతి శుక్రవారం డ్రైడే

వానకాలంలో విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువ. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి శుక్రవారం డ్రై డే పేరుతో పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగించడం, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

### నివారణ చర్యల్లో వైద్య సిబ్బంది

ప్రజలు వ్యాధి బారిన పడకుండా వైద్యాధికారులు, సిబ్బంది అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర వ్యాధులు ప్రబలే ముప్పు పొంచి ఉందని వైద్య సిబ్బంది నివారణ చర్యలు చేపట్టారు. సాధారణ జ్వరం, జలుబు.. సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మక్రిములతో వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవశరీరంలోకి సూక్ష్మజీవులు ప్రవేశిసాయ్తి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. జ్వరంతో పాటు కొంతమందికి దగ్గు, కీళ్లనొప్పులు ఉంటాయి. వైరల్ జ్వరం మూడు నుంచి వారం వరకు ఉంటుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి.
- నిల్వ పదార్థాలు తినరాదు.
- పండ్ల రసాలు, కొబ్బరినూనెలు తీసుకోవాలి.
- తడిచిన బట్టల్లో ఎక్కువ సేపు ఉండకూడదు.
- మాస్క్ తప్పనిసరిగా ధరించాలి.
- కాచి చల్లార్చిన నీటిని తాగాలి.
- బయటి ఆహారం తినకూడదు.
- రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తాగాలి.
- కూలర్లు, టైర్లు మొదలైన వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
- శరీరం మొత్తాన్ని కప్పి ఉంచే దుస్తులు ధరించాలి.
- మురుగు కాల్వలో చెతాచెద్దారం చేరకుండా చూడాలి.
- దోమతెరలు వాడాలి. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు పెట్టాలి.

తరచుగా రుతుపవనాల వలన వ్యాపించే వ్యాధుల నుండి మనల్ని మనం జాగ్రత్తగా ఉంచుకోవడం మరియు మనల్ని మనం రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఒకవేళ మీరు లేదా మీ కుటుంబ సభ్యులు ఎవరిలోనయినా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం తీసుకోండి మరియు స్వీయ రోగనిర్ధారణ లేదా ఓవర్ ది కౌంటర్ ఔషధాలను వాడకండి . ఆశా, ఏఎన్ఎం, ఎం.ఎల్.హెచ్.పి.లను సంప్రదించి తగు వైద్య సహాయం కోసం ఆరోగ్య సమస్యలున్న వారు పీ.హెచ్.సి,యూ లో లేదా ప్రభుత్వ వైద్యశాల యందు చికిత్స పొందవచ్చు అని ఆమె తెలియజేసారు

# విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో 29లక్షలు, 23 లక్షల భారీ వార్షిక వేతనాలతో నియామకాలు పొందిన విద్యార్థులు పవిత్ర, శ్రావణి తల్లిదండ్రులను, ఆకడమిక్ టాపర్ గా నిలిచిన వెంకట జ్వాలా తల్లిదండ్రులను వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ఘనంగా సత్కరించారు. వివిఐటి పూర్వ విద్యార్థులు ప్రుద్విష్, భగధత్ లను స్మరిస్తూ నిర్వహించు రెజల్యూషన్ డే సందర్భంగా అమెజాన్ సంస్థనందు 29లక్షల వార్షిక వేతనంతో నియామకం పొందిన శ్రుంగవరపు పవిత్ర, వాల్మార్ట్ నందు 23లక్షల వార్షిక వేతనంతో నియామకం పొందిన అనమలమూడి శ్రావణి తల్లిదండ్రులకు భగవత్ మెమోరియల్ అవార్డ్, కళాశాల అకడమిక్ టాపర్ గా నిలిచిన జ్వాలాకు ప్రుద్విష్ మెమోరియల్ అవార్డుతో సత్కరించారు. 2023-2024 విద్యాసంవత్సంలో నియామకల క్షీణతను అధిగమించి వివిధ బహుళజాతీయ సంస్థలలో ఉద్యోగాలు పొందిన 700 విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సంధర్బంగా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ మన ప్రియమైనవారిని స్మరిస్తూ మంచి మార్పు కొరుకోవాలని సూచించారు. విద్యార్థులు నియామకాలు పొంది వారి కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించడం సంతోషకరమని అన్నారు. అకడమిక్ టాపర్ జ్వాలా తండ్రి ఎన్ మురళి మాట్లడుతూ వివిఐటిలో అడ్మిషన్ పొందటమే అదృష్టంగా భావించిన తమకు అకడమిక్ టాపర్ గా జ్వాలా నిలబడటం గర్వకారణంగా ఉందని, అది అమె కృషి పట్టుదలకు నిదర్శనం అన్నారు. బాధ్యతగా నడుచుకుంటే మంచి ఫలితాలు రాబట్టవచ్చు అన్నారు. అనమలమూడి శ్రావణి తండ్రి చిరంజీవులు మాట్లడుతూ శ్రావణి విజయం మంచి పేరు తీసుకువచ్చిందని సంతోషంగా ఉందని తెలిపారు. మేము కన్న కలలను మా కూతురు నిజం చేసిందని శ్రుంగవరపు పవిత్ర తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా? వై. మల్లికార్జున రెడ్డి, ప్రుద్విష్ తండ్రి జి. వి.రావ్, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నంబూరు మోహన్ రావు మెమోరియల్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆపద సమయంలో ఆపన్నులకు అభయ హస్తంగా నిలబడుతున్న నంబూరు మోహన్ రావు మెమోరియల్ సేవలు అభినందనీయమని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల యానాది కాలనీలో మోహన్ రావు మెమోరియల్ తరపున నంబూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్ కే యూత్ నంబూరు వారు చీరలు దుప్పట్లు పంపిణీ చేసి వరద బాధితులకుభోజన వసతులు కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవటానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాతలుగా ఉంటారని వారి సేవలు మరవలేనిమని అన్నారు కోటేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి కృష్ణ మాట్లాడుతూ నంబూరు గ్రామ పంచాయతీలోని యానాది కాలనీలో మౌలిక వసతులు కూడా లేక ఏళ్ల తరబడి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారి సమస్యలను స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన ఎమ్మెల్యే త్వరలో కాలనీలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు ఎం వెంకటరమణ కొండలరావు ఎన్ కె నంబూరు యూత్ పాల్గొన్నారు

# రాష్ట్రంలో దుర్మార్గ పాలన

(మొదటిపేజీ తరువాయి)

డైవర్ట్ చేసేందుకే మాజీ ఎంపీ నందిగం సురేష్, విజయవాడ డిప్యూటీ మేయర్ భర్త శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారని తెలిపారు. నాడు సీఎంగా ఉన్న తనపై టీడీపీ ప్రతినిధి పట్టాభి దారుణ వ్యాఖ్యలు చేశారని, అవి విన్న ఎవరికైనా కోపం వస్తుందని, అందుకే జగన్‌ను ప్రేమించే వారు టీడీపీ ఆఫీస్ వద్ద ధర్నా చేశారని చెప్పారు. అంతే తప్ప, తాము అధికారంలో ఉన్నా కక్ష సాధింపులకు దిగలేదన్న వైయస్ జగన్, నాలుగేళ్ల తర్వాత కేసులో అక్రమ అరెస్టులు చేసి వేధిస్తున్నారని ఆక్షేపించారు.

**విపత్తులో ప్రభుత్వ వైఫల్యం:** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విజయవాడ విపత్తు సంభవించిందన్న వైయస్ జగన్, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై ముందస్తు సమాచారం ఉన్నా, ప్రజలను అప్రమత్తం చేయలేదని, దీంతో నగరాన్ని వరద అతలాకుతలం చేసిందని చెప్పారు. అయినా నిందను తమపై మోపుతున్నారని అన్నారు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే 60 మంది చనిపోయారని తెలిపారు. సహాయ చర్యల్లోనూ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్న ఆయన, దాన్నుంచి డైవర్షన్ కోసమే ప్రకాశం బ్యారేజ్‌ను బోట్లు ఢీకొట్టిన ఘటనను వక్రీకరిస్తూ తామే ఆ పని చేశామంటూ దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నిజానికి ఆ బోట్లు టీడీపీ నాయకుల బంధువులవి అన్న ఆయన, అందుకు తగిన సాక్ష్యాలున్నా అబద్ధాలతో వక్రీకరణ చేస్తున్నారని వెల్లడించారు.

**నాలుగేళ్లనాడు ఏం జరిగింది?:** 2021లో ముఖ్యమంత్రిగా ఉన్న తనపై టీడీపీ అధికార ప్రతినిధి దారుణంగా 'బోస్‌డీకె' అని తిట్టారని.. అంటే దానర్థం 'లం.. కొడకా' అని చెప్పారు. ఆ మాదిరిగా తిడితే.. సీఎంను ప్రేమించే వారు, వైయస్సార్‌సీపీని అభిమానించే వారికి కడుపు మండదా అన్న ఆయన, కొందరు టీడీపీ ఆఫీసు వద్ద ధర్నా చేయగా, వారిపైనే దాడి జరిగిదని చెప్పారు. ఆ ఘటనలో ఎవరెవరు ఉన్నారన్న విషయాన్ని సీసీ కెమెరాలు, సెల్ ఫోన్ సిగ్నళ్ల ఆధారంగా గుర్తించి, వారికి 41%-%ఏ కింద నోటీస్ కూడా ఇచ్చారని వెల్లడించారు. అయినా అది ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులే కాబట్టి, అరెస్టు సబబు కాదని స్పష్టం చేశారు. మరోవైపు నిజానికి ఆనాడు ఆ లొకేషన్‌లో నందిగం సురేష్ కానీ, శ్రీనివాస్ కానీ లేరని వైయస్ జగన్ వెల్లడించారు. టీడీపీ ఆఫీసులోని సీసీ కెమెరాల ఫుటేజ్ చూస్తే ఆ విషయం తెలుస్తుందని గుర్తు చేశారు. ఇష్టం వచ్చినట్లు తప్పుడు సాక్ష్యాలు జోడించి, భయపెట్టి, ప్రలోభాలకు గురి చేసి, తాము టార్గెట్ చేసిన వారి పేర్లన్నీ రాయించి, కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే జరుగుతోందని చెప్పారు.

**'రెడ్ బుక్' ఘనకార్యం కాదు:** రెడ్ బుక్‌లు మీరు ఒక్కరే పెట్టుకుంటారని అనుకుంటున్నారన్న వైయస్ జగన్, అది పెద్ద పని కాదని, ఘనకార్యం కానేకాదని స్పష్టం చేశారు. ఆ బుక్ చూపుతూ, అందులో పేర్లున్న వారిపై దొంగ కేసులు పెడుతూ, రాజ్యాధికారం చేయడమే చంద్రబాబు పాలన అని గుర్తు చేశారు. రెడ్ బుక్ పాలనలో నిమగ్నమైన చంద్రబాబు, పరిపాలన పూర్తిగా గాలికొదిలేశారని ఆక్షేపించారు.

**గతంలో ఏనాడైనా జరిగిందా?** అయితే అవన్నీ జరగకపోగా, సీఎం కరకట్ట మీద అక్రమంగా ఉంటున్న ఇంటిని రక్షించడం కోసం, ప్రజలకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత బుడమేరు గేట్లు ఎత్తడంతో, ఆ నీరు విజయవాడను ముంచెత్తిందని వైయస్ జగన్ తెలిపారు. దీంతో 60 మందికి పైగా చనిపోయారన్న ఆయన, వాస్తవంగా మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉండే అవకాశం ఉందని అన్నారు. 'గతంలో కూడా ఎన్నో తుపాన్లు వచ్చాయి.. మరి ఏనాడైనా ఇలా ఇంతమంది చనిపోయారా?' అని నిలదీశారు. ఇది ముమ్మాటికి చంద్రబాబు చేసిన తప్పిదం అన్న వైయస్ జగన్, ఆయన మీద నెగ్లిజెన్స్ కేసు ఎందుకు నమోదు చేయకూడదని ప్రశ్నించారు.

**ఆ బోట్లకు పర్మిషన్ ఎవరిది?:** ప్రకాశం బ్యారేజ్‌ను ఢీకొట్టిన బోట్లు ఎవరివి?. వాటికి ఎవరి హయాంలో పర్మిషన్ వచ్చింది? అని వైయస్ జగన్ ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక, నిర్వహించిన విజయోత్సవాల్లో ఆ బోట్లు కూడా ఉన్నాయన్న ఆయన.. గత నాలుగు నెలలుగా యథేచ్ఛగా సాగుతున్న ఇసుక దోపిడిలో చంద్రబాబుతో, ఆ బోట్ల యజమానులు కూడా భాగస్వాములయ్యారని చెప్పారు. ఇప్పుడు పోలీసులు అరెస్టు చేసిన ఉషాద్రి అనే వ్యక్తి చంద్రబాబు, లోకేష్‌తో దిగిన ఫొటోలు ఉన్నాయని, కోమటి రామ్మోహన్, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం నేత కోమటి జయరాం సోదరుడి కుమారుడని తెలిపారు. ఆలూరి చిన్నాకు కూడా టీడీపీతో సంబంధం ఉందని చెప్పారు. వాస్తవాలన్నీ ఇలా ఉంటే, అన్నీ వక్రీకరిస్తూ, వరదల నుంచి డైవర్ట్ చేస్తూ, తమ పార్టీని నిందిస్తున్నారని ఆక్షేపించారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జీవి, మక్కెన



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేట ఆరో వార్డు నందు వేంచేసి ఉన్న శ్రీ మహాగణపతి స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీ గంధం కోటేశ్వరావు అండ్ బ్రదర్స్ మరియు దాతల సహాయ సహకారాలతో గత 19వ సంవత్సర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు వారి తెలిపారు. బుధవారం ముఖ్య, విశిష్ట అతిథులుగా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు మహాగణపతి హెూమం, మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు లక్కి డీప్ ద్వారా గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం, తదుపరి స్వామివారి లడ్డు వేలం పాట జరిపి అనంతరం స్వామివారిని భారీ విద్యుత్ అలంకరణలతో మేళతారాలతో భారీ ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణకు సత్కారం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వృత్తి ధర్మాన్ని పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ సేవలు నిరూపమానమని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన కాకాని వెంకటరమణను బుధవారం హై స్కూల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జ్ఞాపిక దుశ్శాలువా కప్పి ప్రత్యేకంగా సత్కరించారు. విద్యారంగానికి రమణ అందిస్తున్న సేవలను మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గళ్ళ బాబు, తెలుగు మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి ముంతాజ్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లు ప్రత్యేకంగా కీర్తించారు. అనంతరం ఘనంగా సత్కరించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణ పొదుపు సంఘా మహిళలు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా 1 లక్ష 20 వేల రూపాయల చెక్కలను నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారికి అందజేసరు ఈ కార్యక్రమంలో నరసరావుపేట టూ టౌన్ పొదుపు సంఘ అధ్యక్షురాలు షేక్ అఖిల మరియు పొదుపు సంఘ మహిళలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సరుకులు అందజేత

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నరసరావుపేట జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మేడిశెట్టి రామారావు ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం అవనిగడ్డకు ఈ రోజున నరసరావుపేట పార్టీ కార్యాలయం నుండి సుమారు రెండు లక్షల రూపాయలకు సంబంధించిన బట్టలు, సరుకులు, మెడిసిన్స్ తదితర సామాన్లు పల్నాడు జిల్లా నరసరావుపేట పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్యద్ జిలాని గారు జండా ఊపి ప్రారంభించారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



**నరసరావుపేట, మేజర్న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు భవన నిర్మాణ కార్మికులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పల్నాడు భావన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నరసరావుపేట నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు నరసరావుపేట శాసనసభ్యులు శ్రీ చదలవాడ అరవింద బాబు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన మెమో నెంబర్ 1214 ను రద్దుచేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఈ మేమో వల్ల పల్నాడు జిల్లాలో సుమారు 6 కోట్ల రూపాయల వరకు సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికులు రావాల్సిన లబ్ధి నిలిచిపోయిందని ఈ మెమోని వెంటనే వెంటనే రద్దు చేసి భావన మరియు నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కోరారు ప్రమాదాల్లో చనిపోయిన సహజ మరణం చెందిన కార్మికులకు, అంగ వైకల్యం చెందిన వారికి, నిర్మాణ కార్మికులకు వారి పిల్లలకు వివాహ కానుకలు, ప్రసూతి సహాయాలు, తాత్కాలిక అంగవైకల్యం, చనిపోయిన కార్మికుల అంత్యక్రియలకు, పిల్లల చదువులకు స్కాలర్ షిప్పులు సంక్షేమ బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులకు గుర్తింపు కార్డులు తదితర సంక్షేమ పథకాలన్నీ భవన నిర్మాణ కార్మికులకు అందక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఈ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా కేంద్ర ప్రభుత్వానికి కానీ రూపాయి కూడా ఖర్చు కాదని భవన నిర్మాణ కార్మికులు దాచుకున్న డబ్బులు వందల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో ఉన్నాయని వాటిని వాడుకునే అవకాశాన్ని కల్పించాలని తెలియచేశారు. జిల్లా అధ్యక్షుడు అవ్వరు ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని తీసుకువచ్చిన ఆశించిన స్థాయిలో ధరలు తగ్గలేదని వినియోగదారుడికి సరసమైన ధరకు అందుబాటులో ఉండే విధంగా సమగ్ర విసుక విధానాన్ని తీసుకువచ్చి భవన నిర్మాణ కార్మికుల ఉపాధి పెంచాలని అన్ని ఇసుక రీచులను తెరచి ఇసుక రేవుల్లో పనిచేసే భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో చేసే నిర్మాణాలలో స్థానికంగా ఉన్న కార్మికులను నియమించి కార్మికులకు ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్ముల సురేష్ బత్తుల బాలకోటయ్య షేక్ జానీ మస్తాన్ పటాన్ మస్తాన్వలి షేక్ కరీముల్లా షేక్ జానీ భాష పెదాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలకు హెచ్బి టెస్టులు అవసరం : నాగరాజ కుమారి

**వినుకొండ మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం అనురాధ ఆధ్వర్యంలో వినుకొండ మండలం నరగాయపాలెం సెక్టర్ లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల నిర్మల హై స్కూల్ నందు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నాగరాజుకుమారి ఆధ్వర్యంలో గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులచే మొక్కలు నాటించారు .కార్యక్రమంలో హెచ్ఎం సిద్ధార్థ ఎం ఎల్ హెచ్ వి శివ పార్వతి అధ్యక్షత వహించి తల్లులకు పోషకాహారం గురించి మాట్లాడుతూ మునగాకు తప్పనిసరిగా వంటలలో వాడాలని ప్రోటీన్స్ విటమిన్ లో ఉన్న ఆహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించి చెప్పారు కిశోర బాలికలకు హెచ్ బి టెస్ట్ లు చేశారు . కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం రాజకుమారి హెచ్ఎం సిద్ధార్థ అంగన్వాడీ కార్యకర్తలు ఎం కోమలిదేవి పీ మెర్సి



సుజాత ఏ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి ఏవీ పద్మావతి కే హైమావతి ఎం ఎస్ కె కాసింబి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**రెంటచింతల, మేజర్ న్యూస్ :** వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్.కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలు, సచివాలయాల పరిధిలో కాలానుగణ వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమలు, ఆహారం, నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమల వృద్ధితో మలేరియా, డెంగీ , టైఫాయిడ్ ,చికెన్ గున్యా వంటి వ్యాధులతోపాటు విష జ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. నిల్వ నీటిలో దోమల లార్వా వృద్ధి ద్వారా సీజనల్ వ్యాధులు వస్తాయని,నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ చల్లడం ద్వారా దోమలను



నివారించవచ్చని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తూ మరగబెట్టి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. నిల్వ చేసిన పదార్థాలు, బయట ఆహారం తినడం మానుకొని ప్రజలు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. వాటర్ ట్యాంకు క్లోరిఫికేషన్, వాటర్ పైపులైన్లలో లీకేజీ, డ్రైయినేజీ వ్యవస్థ పై ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీల ద్వారా తెలుసుకుంటూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పంచాయతీ, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య పనులపై దృష్టి సారిస్తామన్నారు. ఎవరైనా దగ్గు, జ్వరంతో బాధపడుతుంటే గ్రామాల్లో సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బందికి తెలియపరచాలన్నారు. ఆయా గ్రామాల్లో పరిస్థితి పై సర్వే రిపోర్టు ప్రతిరోజు పరిశీలించటం జరుగుతుందన్నారు. రెంటచింతల, పశర్ల పాడు,జెట్టిపాలెం, రెంటాల, మల్లవరం తదితర గ్రామాల్లో జరిగిన మెడికల్ క్యాంపులలో పలువురు వైద్యాధికారులు, జనసేన పార్టీ యూత్ కన్వీనర్ వేల్పుల లక్ష్మి రాజు , ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రాజెక్టు పరిధిలోని ఒకటవ వార్డు స్కూల్ నందు ఘనంగా పోషకాహార మాసోత్సవాలు జరిపారు .కార్యక్రమానికి సూపర్వైజర్ కే శ్రీలత అధ్యక్షత వహించారు ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు ఎదిగే పిల్లలకు ప్రభుత్వము పౌష్టికాహారాన్ని అందజేస్తుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దీనివల్ల పిల్లలు మహిళలు రక్తహీనత లోప పోషణను నివారించవచ్చు తల్లిదండ్రులు చిన్నపిల్లల ఆరోగ్య పట్ల ప్రత్యేక దృష్టి కనపరచాలని తెలిపారు పుట్టిన పిల్లలలో డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యము అని తెలియజేశారు అందరూ కూడా మాంసాకృత్తులు చిరుధాన్యాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవాలని



అనంతరం వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు, సైకిల్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, అంగన్వాడీ టీచర్లు జి విజయ, రేవతి, సుధా, గాయత్రి సోనీ, నాగజ్యోతి, మేరీ, సరస్వతి కనకమ్మ, విద్యార్థినీలు ఆయాలు తదితరులు కార్యక్రమాలలో పాల్గొన్నారు

# చంద్రబాబు అంటే అభివృద్ధి.. జగన్ అంటే అరాచకం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్**



చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి, నాయకులకు, అధికారులకు, సామాన్య ప్రజలకు కూడా వరద బాధితులను ఆదుకోవాలని ఉంటే, ఈ రాష్ట్రాన్ని నాశనం చెయ్యాలని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని, జగన్ రెడ్డి ని రాజకీయాల నుండి, ఈ రాష్ట్రం నుండి ప్రజలు వెళ్లగొట్టాలని ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరు నగరంలోని డి ఎస్ నగర్ లో గల కన్యకా పరమేశ్వరి ఎంక్లేవ్ వద్ద దాతలు వరద బాధితులకు అందజేసిన పలు రకాల వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, మిట్టపల్లి భీమేశ్వర వెంకట సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ వేమవరపు జ్యోతి, ఆతుకూరి ఆంజనేయులు, టి ఎల్ వి ఆంజనేయులు, కొనకళ్ల సత్యం, ఈరంటి వరప్రసాద్, మురళీ, మరియు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గడిచిన పది రోజుల్లో వరద బీభత్సానికి గురైన బాధితుల కోసం గుంటూరు నగరం నుండి పెద్ద సంఖ్యలో దాతలు స్వచ్ఛందంగా సహాయ కార్యక్రమాలలో పాల్పంచు కుంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. వరద బాధితుల పరిస్థితులు బట్టి వారికి అవసరమైన వస్తువులను ఫ్యామిలీ ఫ్రెండ్స్ తరపున సుమారుగా ఐదు లక్షలు విలువ చేసే వస్తువులను అందించడం సంతోషదాయకం అని అన్నారు. చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాజకీయ నాయకు లు, ఉద్యోగస్తులు స్వచ్ఛంద సేవా సంస్థలు వరద బాధితులను ఆదుకుంటుంటే, పులివెందుల శాసనసభ్యుడు ఎంతో దురదృష్ట మైన ఆలోచనలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చెడ్డ ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కొమ్మాలపాటి శ్రీధర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం , అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని పలనాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాలలో మరియు మండల కేంద్రమైన పెద్దకూర పాడులో బుధవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. పెద్దకూరపాడు లోని మిట్ట సెంటర్లో ఏర్పాటు చేసిన గణేశుని నవరాత్రులలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని, జగన్ పాపాలే ప్రజలకు శాపాలైనాయని, ఆర్థిక మాంద్యముతో రాష్ట్రం కుదేల్ అయిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలంటే సమర్ధవం తమైన నాయకుడు అవసరమని నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి పాలన కట్టబెట్టారన్నారు. గత పది రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలతో కృష్ణా పరివాహక ప్రాంతమంతా వరద ముంపుకు గురైతే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిద్రాహారాలు మాని పరిస్థితులను సక్క పెట్టడానికి నిర్విరామంగా కృషి జరిగిందంటే అది అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు నిదర్శనం అన్నారు. ఆయన పిలుపుతో రాష్ట్ర ప్రజానీకం మొత్తం వరద ప్రాంతాలలో సహాయ సహ కారాలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను పరామర్శించకపోగా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం ఆయన దుష్ట రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ఇకనైనా దుష్ట రాజకీయాలు మానుకొని వరద ముంపు ప్రాంతాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అర్తిమల్ల రమేష్, భాష్యం ఆంజనేయులు, గల్లా బాబు, ఏటుకూరి బ్రహ్మయ్య, ముంతాజ్, బాలయ్య, కంచర్ల సుధాకర్, మల్లాల్ రఫీ, అజముల్లా తదితర మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన : ఏ.డి.ఏ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు-2005 చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కే. రమమ్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాచవరం మండల ప్రత్యేక అధికారి బి. శ్రీకృష్ణదేవరాయలు సమాచార హక్కు చట్టం గురించి సిబ్బందికి మరియు ప్రజలకు వివరించి సమాచారం కోరే విధానం గురించి మరియు కాల పరిమితి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వరప్రసాద్ యు.ఓ.పి.ఆర్.డి డి.వెంగళ రావు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రానికి జగన్ విఘ్నాలు తొలగాలి.. అభివృద్ధి మెరవాలి : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వేలం పాటలో గణపతి లడ్డూ దక్కించుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి సాధ్యమైనంత త్వరగా జగన్ రెడ్డి విఘ్నాలు తొలగి అభివృద్ధిలో పరుగులు తీయాలని ఆ వినాయకుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చ డం కోసం నవయువకుడిగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరింత శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఆ గణపయ్యను వేడుకున్నామన్నారు. వినుకొండ కొత్తపేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. గణనాథుడి విగ్రహం వద్ద ఉంచిన లడ్డూ ప్రసాదానికి బుధవారం వేలం పాట నిర్వహించారు. వేలంలో స్వయంగా పాల్గొని లడ్డూను రూ.41 వేలకు జీవీ ఆంజనేయులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపులోనూ ఎమ్మెల్యే జీవీ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన ఆయన మళ్లొచ్చే ఉత్సవాల నాటికి ముఖ్యమంత్రి తలపెట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ముందు కు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించామన్నారు. వినుకొండ నియోజకవర్గం ప్రజలకు ఏ లోటు రాకుండా చూడాలని, రైతులకు మంచి దిగుబడులు, యువతకు మంచి అవకాశాలను అందించాలని కోరుకున్నాన్నారు.

## సకల కార్యాలసిద్ధికి తొలి పూజ మహాగణపతికే

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజ్ఞానాచనానికి సిద్ధి బుద్ధి వృద్ధి చెందడానికి గణపతిని పూజించడం ఆనవాయితీగా వస్తుందని తలపెట్టిన కార్యం సిద్ధించాలంటే గణపతికి మొదటి పూజ చేయటం సాంప్రదాయంగా వస్తుందని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. అడిగిన వెంటనే కోరికలను తీర్చే గణనాధుని పూజ భారతదేశంలో ఎక్కువ మంది జరుపుకునే పండుగ అని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. బుధవారం వినాయక చవితి జరిపి ఐదవ రోజు సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని పలు మండపాలలో వినాయకుని ప్రత్యేక పూజలు జరిపి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఆ గణపతి దేవుని తెలుగు ప్రజలందరికీ శుభాలను కలుగజేయాలని ఎమ్మెల్యే నసీర్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కంభంపాడులో పౌష్టికాహారోత్సవాలు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో మండలంలోని చింతలచెరువు సెక్టార్‌లోని కంభంపాడు గ్రామం లో బుధవారం అంగన్వాడి సెంటర్ వద్ద పోషకాహారం మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎం శ్రీరాములు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజకుమారి ఆధ్వర్యంలో గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లులచే మొక్కలు నాటించారు. సూపర్వైజర్ నాగరాజకుమారి మాట్లాడుతూ గర్భవతులకి, బాలింతలకి, పిల్లల తల్లులకు వంటల డెమో ద్వారా రుచి చూపించి తినిపించి వివరించడం జరిగినది. మునగాకు తప్పనిసరిగా వంటలలో వాడాలని ప్రోటీన్స్ విటమిన్ లో ఉన్న ఆహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించి ఆలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న పాలు, గుడ్లు, చిక్కి, రాగిపిండి,అటుకులు, తదితర అన్నిటిని తిని రక్తం పెంచుకోవాలని అలాగే మంచి ఆకుకూరలను కూడా బాగా తినాలని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో హెచ్ఎం. శ్రీరాములు, సూపర్వైజర్ ఎం.నాగ రాజకుమారి, ఏఎన్ఎం రాధిక, ఆశ సునీల, లక్ష్మి, ఎం ఎస్ కె సాయి లక్ష్మి, ఏ డబ్బు డబ్బు ఎస్.రమణ,జి. రజిత,పి.కీర్తి రాజ్యం, పిల్లల తల్లులు, గర్భిణీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకూరపాడు రైతు భరోసా కేంద్రం నందు బుధవారం మండల డిప్యూటీ తాసిల్దార్ పి.నిర్మల కృష్ణ వ్యవసాయ అధికారి ఐ. శాంతిలు రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు 2005 చట్టంలోని ప్రాథమిక అంశములు, సమాచార హక్కు అధికార యంత్రాంగం విధులు గురించి వివరించారు. ప్రతి అధికార యంత్రాంగంలో పారదర్శకత జవాబుదారితనం తీసుకురావటం కోసం అధికారంలో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజలకు కల్పించిన హక్కే సమాచార చట్టమని తెలియజేశారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులకు పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డు ప్రధానోత్సవం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల కేసీపీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ప్రముఖ కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులకు గుంటూరు గోరంట్లలోని కెనడీ నెక్స్ట జెన్ పాఠశాలలో పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు ప్రధానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మాచర్ల పట్టణం కిడ్స్ పాఠశాలకు చెందిన హెడ్మాస్టర్ జేవిఎన్ రామకృష్ణ శాస్త్రి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ పవన్ కుమార్, సోషల్ ఉపాధ్యాయులు చిలకా ఆనంద్‌లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. కెఎస్ లక్ష్మణరావు చేతులమీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కిడ్స్ పాఠశాల హెడ్మాస్టర్ శాస్త్రి మాట్లాడుతూ మా పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదల, మంచి వ్యక్తిత్వం ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చునని తెలియజేశారు. అవార్డులను సాధించిన ఉపాధ్యాయులను కిడ్స్ పాఠశాల యాజమాన్యం, సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వశాఖలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న లక్ష్యంతోనే 2005లో సమాచార హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం -2005 పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఏవో మాట్లాడుతూ అధికార యంత్రాంగంలో జవాబుదారీ విధానాన్ని తీసుకువచ్చేందుకు వారి ఆధీనంలో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకే సమాచారం హక్కు చట్టాన్ని చట్టబద్ధం చేసినట్లు చెప్పారు. అధికార యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని పౌరులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ సమాచార హక్కు చట్టం రూపకల్పన చేయటం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని సమాచారం కొరకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి? ఎంత రుసుం చెల్లించాలి. ఎన్ని రోజులలో సమాచారం పొందవచ్చు? వంటి వివరాలు తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ఎవరైనా ఏ శాఖ నుంచైనా తగిన సమాచారాన్ని దరఖాస్తు చేసిన నాటి నుంచి 30 రోజులలోపు రాబట్టవచ్చని చెప్పారు. ఇందుకు అయ్యే ఖర్చును దరఖాస్తు దారు సంబంధిత శాఖకు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యల్ ఏలీషా, రైతులు , సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ అంతం



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండటం వల్లనే ఆ వ్యాధిని అంతం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ సంస్థ జోనల్ సూపర్వైజర్ ఎం. విశ్వేశ్వరరావు అన్నారు. నాకో మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆజ్ఞానుసారం రెండు నెలల పాటు 'మీకు తెలుసా'రాష్ట్రస్థాయి ఇంటెన్సిఫైయిడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రెంటాల, మంచికల్లు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. సదస్సులలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ 6 నెలలకోసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని తద్వారా శరీరంలోని రుగ్మతలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వారి పట్ల ప్రేమ, అభిమానాలు కలిగి ఉండాలని తెలిపారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 100 గ్రామాల్లో పనిచేస్తోందని, పల్నాడు జిల్లాలో 55 గ్రామాల్లో 8 వారాలపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి శౌరికుమారి, ఎంఎల్ హెచ్ పీలు, ఆశా వర్కర్లు, లింక్ వర్కర్స్ లక్ష్మీ,కమల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నందిగం సురేష్ నోరు విప్పొద్దనే జగన్ రెడ్డి ములాఖత్ రాజకీయం

### ఏ నాటికైనా జగన్ సహా అతడి బ్యాచ్ మొత్తం జైలుకే : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రకాశం బ్యారేజీని కూల్చి లక్షలమందిని ముంచాలన్న కుట్ర కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ నోరు విప్పకూడదనే జగన్ ములాఖత్ రాజకీయం చేస్తున్నా రని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రజలు విపత్తులో ఉంటే సాధ్యమైన సాయం చేయాల్సింది పోయి మహావిధ్వంసానికి ప్లాన్ చేసి దొరికిపో వడంతో నిజాలు బయటపడకుండా ఉండేందుకే జగన్ పాట్లు పడుతున్నారని, పైగా వరద బాధితుల్ని పరామర్శించడం కంటే జైల్లోని మిత్రుల్ని కలుసుకోవడమే జగన్‌కు ముఖ్యమైందని చురకలు వేశారు. ప్రకాశం బ్యారేజీకి అంత బరువైన పడవలు ఎలా కొట్టుకు వచ్చాయి అన్న విషయంపై నిన్నటి వరకు అనుమానంగా ఉన్న సంగతు లన్నీ జగన్ రెడ్డి చర్యలతో నిజం అని నిరూపణ అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రకాశం బ్యారేజీ కూల్చేసే కుట్ర వెనక ఉన్న దుష్ట చతుష్టయం ముమ్మటికీ మాజీ సీఎం జగన్, సజ్జల, తలశిల రఘురాం, నందిగం సురేష్ అని బలంగా చెప్పగలమన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో గుంటూరు జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎంపీన నందిగం సురేష్‌ను జగన్ ములాఖత్‌లో కలవడంపై ఈ మేరకు కీలక వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. జైల్లో పోలీసులు గట్టిగా అడిగినా తమ పేర్లు ఎక్కడా చెప్పొద్దని సమాచారం చేరవేయడానికే ఆగమే ఘాలపై జగన్ ములాఖత్‌కు పరుగ్నులు తీశాడన్నారు. ఇలాంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేశాడని చెప్పుకోవడానికే సిగ్గుగా అనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు జీవీ. ఒకవైపు విజయవాడ నుంచి విశాఖ, ఉత్తరాంధ్రప్రజలు వర్షాలు, వరదలతో అల్లాడిపోతుంటే మాజీ సీఎంగా చేసిన వ్యక్తి చేయాల్సిన పనులేంటి తనేం చేస్తున్నాడు అని ప్రశ్నించారు. మొన్నటి వరదల్లో కృష్ణా నదికి ఎన్నడూ లేనిరీతిలో 11.47 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని, అలాంటి తరుణంలో లైసెన్స్ లేని 40-5 0టన్నుల బరువైన బోట్లతో ప్రకాశం బ్యారేజీకి నందిగం సురేష్ అతడి బ్యాచ్ నష్టం చేయాలని చూశారన్నారు జీవీ. ఒకవేళ నందిగం సురేష్, తలశిల రఘురామ్ కుట్రలు ఫలించే ఉంటే విజయవాడ మొత్తం మునిగి పోయి వేలాది మంది ప్రాణా లు కోల్పోయేవా రన్నారు. చంద్రబాబు ప్రభు త్వాన్ని అస్థిరపరి చేందుకు, స్వార్థ రాజకీయాల కోసం ఇంత మంది ప్రాణాలు బలి తీసుకునేందుకు సిద్ధపడడం దారుణమన్నారు జీవీ. వైకాపా లాంటి క్రిమినల్ రాజకీయ పార్టీని, జగన్ లాంటి క్రిమినల్ రాజకీయ నాయకుడిని నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. వైకాపా గొడ్డలి, కుట్రల రాజకీయాలను ప్రజలు ఎన్నికల్లో తిరస్కరించినా అతడి బుద్ధి మారక పోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జగన్ చేసిన తొలి రాజకీయ పర్యటన... నాడు నెల్లూరు జైల్లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అని... ఇప్పుడు గుంటూరు జైలుకు వచ్చి నందిగం సురేష్ పరామర్శకు వెళ్లాడన్నారు. జగన్ తీరు చూస్తుంటే జైళ్లలో ఉన్న వారితో ములాఖత్ అయినా పరామర్శలు చేస్తున్నాడో... రానున్న రోజుల్లో జైలుకు వెళ్లాల్సి వస్తే ఏ జైలు బావుంటుందో చూసుకుంటున్నాడో అర్థం కావడం లేదని చురకలు వేశారు. పైగా నందిగం సురేష్ అమాయకుడు అన్నట్లు మాట్లాడుతున్నారని... వైకాపా పాలనలో ఇదే కృష్ణానదిని కొల్ల గొట్టి వందల కోట్లు సంపాదించిన వ్యక్తి అతడని, అమరావతి పర్యటనలో చంద్రబాబునే చంపాలని చూశారని గుర్తు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలో విలువైన నిర్మాణసామాగ్రిని దోచు కున్న దొంగల వెనకున్నదీ అతడే అన్నారు. చంద్రబాబు నివాసంపై దాడిలోనూ ఇదే నందిగం సురేష్ ముఖ్యుడిగా ఉండడం నిజం కాదా అని నిలదీశారు. నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని నందిగం సురేష్ సోదరులు చేయలని దుర్మార్గం లేదని, ఇసుక అక్రమ రవాణాతో పాటు అడ్డొచ్చిన వారిని చంపేస్తామంటూ బెదిరింపులకు గురి చేశారన్నారు. ఎన్నికల సమయంలో నందిగం సోదరుడు ప్రభుదాస్ ఇసుక అక్రమరవాణ కేసులో అరెస్టయింది మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇలాంటి దారుణమైన నేరచరిత్ర ఉన్న నందిగం సురేష్ జగన్‌కు ముఖ్యమయ్యాడ ని, బుడమేరు వరదలో సర్వం కోల్పోయిన లక్షలమంది బాధితుల కన్నీళ్లు తుడవడానికి మాత్రం సమయంలో లేకపోయిందని మండిపడ్డారు. అందుకే రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా దోచుకున్న నేరాలకు, అంతుదరీ లేని హత్యా రాజకీయాలు చేసినందుకు... ఏ నాటికైనా జగన్ సహా అతడి బ్యాచ్ మొత్తం జైలుకు పోవడం మాత్రం స్పష్టమన్నారు జీవీ. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టి ధ్వంసం చేయాలని చూసిన బోట్లపై ఎవరి పేర్లు ఉన్నాయో, ఏ పార్టీ రంగులు ఉన్నాయో, బోటు యజమానుల వెనక ఉన్న చీకటి శక్తులు ఎవరో అన్నీ బయటకు వస్తాయి... తొందర ఎందుకు, ఉలుకుపాటు ఎందుకు అన్నారు. విజయవాడ పోలీసులు అదే పనిలో ఉన్నారని ఎవరెవరు జైలుకు పోవాల్సి వస్తుందో త్వరలోనే చూస్తామన్నారు. ఇదే సమయంలో విజయవాడ వరదల నుంచి దృష్టి మళ్లించాల్సిన అవసరం, అగత్యం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేదన్నారు ఎమ్మెల్యే జీవీ. విపత్తు జరిగిన రోజు నుంచి బాధితులే రోడ్డుపైకి వచ్చి శభాష్ అనే రీతిలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టామన్నారు. రికార్డు సమయంలో గండ్లు పూడ్చి... విజయవాడ నగరాన్ని ముంపు నుంచి బయటకు తీసుకు వస్తున్నారనీ తెలిపారు. చేతనైతే ఆ సహాయచర్యల్లో తమవంతు సాయం చేయాల్సింది పోయి నీచమైన బురదరాజకీయాలు చేస్తున్నందుకు ప్రతిఫలం కూడా త్వరలోనే అనుభవిస్తారన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు : సర్పంచ్ గుడిపూడి రాజు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా దోమల నివారణకు పాగింగ్ నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామంలోని వీధులలో బుధవారం గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ సుధారాణి పర్యవేక్షణలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల యొక్క లార్వా వృద్ధి చెందకుండా దోమలను అరికట్టడం కోసం జంబో ఇంజనులతో పాగిం గ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపూడి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నా మన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుధారాణి, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, ఉస్మాన్, సుభాని, కొండలు తదితర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం వరద సహాయం సాగు చేస్తున్న వారికే అందించాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కొనసాగుతున్న వరదలు వలన నష్టపోయిన పంటలకు ఆర్థిక సహాయాన్ని పంట వేసి సాగు చేస్తున్న వారికే చెల్లిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్వాగతించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయాన్ని దాదాపు 80 శాతం కౌలుదారులే చేస్తున్నారని అతివృష్టి, అనావృష్టి, అకాలవృష్టి, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి వివరించారు. మరోవైపు భూమిపై హక్కులు ఉన్నవారు వ్యవసాయం చేయకుండా అత్యధికంగా కౌలు వసూలు చేస్తూ ,తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకుల నుండి పంట రుణాలు పొందడం, రైతు భరోసా పొందడం, ప్రభుత్వం అందించే ఇతర సౌకర్యాలను, విలాసాలను పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టం నమోదు చేసే ఫారంలో వాస్తవ సాగు దారుడు లేదా కౌలు దారుల పేర్లు పేర్కొనాలి. కౌలు రైతు ఎన్ని ఎకరాల పంట నష్టపోతే అన్ని ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలి. స్థానిక అధికారులు పొలాలలోకి వెళ్లి సక్రమంగా భూ యజమాని ప్రమేయం గాని పాస్ పుస్తకం ఉండాలనే షరతులు పెట్టకుండా పంట సాగు దారుని పేరు నమోదు చేయాలి. రెవిన్యూ, వ్యవసాయ, ఉద్యానవన , శాఖ అధికారులు కలిసి టీంగా ఏర్పడి కృషిచేసి



నష్టపరిహారాన్ని కౌలు రైతులకు వెంటనే చెల్లించాలి. మరలా తిరిగి పంట వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలన్నారు. డ్రైనేజీ కాలువలను యుద్ధ ప్రతిపాదికన రిపేరు చేయాలని, పెట్టుబడి సహాయం అందిస్తున్న రైతు భరోసా ద్వారా పంటలు వేసిన సాగుదారులకే అందించాలని బ్యాంకులు పంట రుణాలను పంటలు వేసిన వారికే చెల్లించాలని ,ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని ఒక ప్రకటనలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

# చిన్న తరహా పరిశ్రమలు



- ❋ పేదరిక నిర్మూలన ఉపాధికల్పన, గ్రామీణాభివృద్ధి మరియు ప్రాంతీయాభివృద్ధిని సాధించడంలో మనదేశంలో చిన్నతరహా పరిశ్రమల పాత్ర గుర్తించదగినది.
- ❋ తయారీరంగంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం ఉత్పత్తిలో దాదాపు 40% ఈ రంగం కల్పిస్తోంది. అదేవిధంగా పెద్ద తరహా రంగంతో పోల్చినపుడు చిన్నతరహారంగం 5రెట్లు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది.
- ❋ పెద్దతరహా పరిశ్రమల నుండి గట్టిపోటీ ఎదురైతున్నప్పటికీ, ప్రభుత్వం నుండి మద్దతు ప్రోత్సాహకరంగా లేకపోయినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పురోగతిలో చిన్న తరహా పరిశ్రమలు ప్రధానపాత్రను పోషిస్తున్నాయి.
- ❋ 1948- పారిశ్రామిక విధాన తీర్మానం, భారత ఆర్థిక వ్యవస్థను మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ప్రకటించింది. ఈ తీర్మానంలో చిన్న తరహా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చారు.
- ❋ 1977- పారిశ్రామిక విధాన తీర్మానంలో చిన్న తరహా, కుటీర పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.
- ❋ కుటుంబ సభ్యులతో, నామమాత్రపు పెట్టుబడితో నిర్వహించే పరిశ్రమలను కుటీర పరిశ్రమలు అంటారు.
- ❋ షుమ్ పీటర్ అనే ఆర్థికవేత్త, చిన్నతరహా పరిశ్రమలను ఉద్దేశించి స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్ అని పేర్కొన్నాడు.
- ❋ మనదేశంలో పురాతనమైన అతిపెద్ద చిన్న తరహా పరిశ్రమ చేనేత పరిశ్రమ.
- ❋ డిజి కార్వే కమిటీ సలహా మేరకు 1955 నుండి 5 లక్షలలోపు పెట్టుబడులు గల పరిశ్రమలను చిన్న తరహా పరిశ్రమలు (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్-యస్‌యస్‌ఐ)గా పరిగణించేవారు.
- ❋ 1997 సంవత్సరంలో నియమించిన అబిద్ హుస్సేన్ కమిటీ సలహా మేరకు చిన్నతరహా పరిశ్రమల యంత్ర పరికరాలపై పెట్టే పెట్టుబడి పరిమితి రూ.3కోట్లకు పెంచినప్పటికీ, 2000 సంవత్సరంలో రూ. 1 కోటికి తగ్గించడం జరిగింది.
- ❋ 2005సంవత్సరంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఎంపిక చేసిన 69 రకాల చిన్నతరహా, అనుషంగిక పరిశ్రమల్లో పెట్టుబడుల పరిమితిని రూ. 5కోట్లకు పెంచడం జరిగింది.
- ❋ 1991 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 1991 ఆగష్టులో చిన్న, అతిచిన్న (టిని) గ్రామీణ పరిశ్రమలకోసం ఒక ప్యాకేజీ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అతిచిన్న పరిశ్రమల పెట్టుబడి పరిమితిని రూ.2లక్షల నుండి రూ.5లక్షలకు పెంచారు. దీనివలన పట్టణాల్లో ఉండే అనేక చిన్న పరిశ్రమలు అతి చిన్న పరిశ్రమలుగా గుర్తించ బడ్డాయి.
- ❋ లఘు పరిశ్రమల్లో (1991-పారిశ్రామిక తీర్మానం ప్రకారం) గరిష్ట పెట్టుబడి రూ. 10లక్షలు.
- ❋ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల చట్టం (2006) ప్రకారం పరిశ్రమలను ఐదు రకాలుగా వర్గీకరించారు. అవి
  1) సూక్ష్మ పరిశ్రమలు
  2) చిన్న తరహా పరిశ్రమలు
  3) మధ్యతరహా పరిశ్రమలు
  4) భారీ పరిశ్రమలు మరియు
  5) మెగా పరిశ్రమలు

1) **సూక్ష్మ పరిశ్రమలు** : యంత్ర పరికరాలపై, సేవలపై రూ. 25 లక్షల లోపు పెట్టుబడి ఉన్న పరిశ్రమలు.

2) **చిన్న తరహా పరిశ్రమలు** : ఉత్పత్తిపై రూ.25లక్షల నుండి రూ.5కోట్లు, సేవలపై 10 లక్షల నుండి రూ. 2 కోట్ల పెట్టుబడి పెట్టే పరిశ్రమలు. 10లక్షలు అంతకంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో ఒక్కో శ్రామికుడిపై సగటున గరిష్టంగా రూ.15వేలు పెట్టుబడి పెడితే వాటిని గ్రామీణ పరిశ్రమలు అని అంటారు.

**కుటీర పరిశ్రమలు:** నామమాత్రపు పెట్టుబడితో కుటుంబ సభ్యులు కలిసి, శ్రమ, సాంద్రత పద్ధతుల ద్వారా వస్తుసేవలను తయారుచేసే పరిశ్రమలను కుటీర పరిశ్రమలు అంటారు.

3) **మధ్యతరహా పరిశ్రమలు** : ఉత్పత్తిపై గరిష్ట పెట్టుబడి రూ.5కోట్లు నుండి రూ.10కోట్ల వరకు, సేవలలో రూ.2కోట్ల నుండి రూ.5కోట్ల పెట్టుబడి పెట్టే పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమలంటారు.

4) **భారీ పరిశ్రమలు:** రూ.10కోట్ల నుండి రూ.100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టే పరిశ్రమలు.

5) **మెగా పరిశ్రమలు** : రూ.100 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి ఉన్న పరిశ్రమలను మెగా పరిశ్రమలు అంటారు.

- ❋ **సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం-2006:** (మైక్రో,స్మాల్ &మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంట్‌యాక్ట్- ఎమ్‌యస్ ఎమ్ఇడి)
- ❋ దీనిప్రకారం పరిశ్రమలను రెండు రకాలుగా వర్గీకరించారు. అవి తయారీ రంగ పరిశ్రమలు, సేవారంగ పరిశ్రమలు. అనుబంధ పరిశ్రమలను తొలగించి, మధ్యతరహా పరిశ్రమలు అనే భావనను ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం పరిశ్రమల వర్గీకరణ క్రింది విధంగా ఉంది.

1) **సూక్ష్మ పరిశ్రమలు** : ఉత్పత్తిరంగంలో, యంత్రాలపై స్థిరపెట్టుబడి రూ. 25 లక్షలు, సేవారంగంలో రూ. 10లక్షల వరకు ఉంటుంది.

2) **చిన్న పరిశ్రమలు:** ఉత్పత్తిరంగంలో స్థిరపెట్టుబడి రూ.25లక్షల నుండి రూ.5కోట్లు మరియు సేవా రంగంలో పెట్టుబడి రూ.10లక్షల నుండి రూ.2 కోట్ల వరకు ఉంటుంది.

3) **మధ్యతరహా పరిశ్రమలు:** ఉత్పత్తిరంగంలో పెట్టుబడి రూ.5కోట్ల నుండి రూ.10కోట్లు మరియు సేవా రంగంలో పెట్టుబడి రూ.2కోట్ల నుండి రూ.5 కోట్లవరకు ఉంటుంది.

**ఎమ్ఎస్ఎమ్ఇ-పునఃవర్గీకరణ:** ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా 2020లో మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్‌లను పెట్టుబడులు మరియు వార్షిక టర్నోవర్‌ల ఆధారంగా పరిశ్రమలను ఈ క్రింది విధంగా పునఃవర్గీకరించారు.

1) **మైక్రో ఎంటర్‌ప్రైజెస్** : ప్లాంట్ మరియు మెషినరీ లేదా ఎక్విప్‌మెంట్‌లో
పెట్టుబడి : 1 కోటి రూపాయల లోపు
టర్నోవర్ : రూ. 5 కోట్ల రూపాయల లోపు.

2) **స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ :**
ప్లాంట్ మరియు మెషినరీ లేదా ఎక్విప్‌మెంట్‌లో
పెట్టుబడి: రూ.10కోట్ల రూపాయలకు మించకుండా
టర్నోవర్: రూ.50కోట్ల రూపాయలకు మించకుండా

3) **మధ్యతరహా పరిశ్రమలు :**
**(మీడియం ఎంటర్ ప్రైజెస్)**
ప్లాంట్ మరియు మెషినరీ లేదా ఎక్విప్‌మెంట్‌లో
పెట్టుబడి: రూ. 50కోట్లకు మించకుండా
టర్నోవర్ : రూ. 250 కోట్ల రూపాయలకు లోపుగా

- ❋ ఎమ్.ఎస్.ఎమ్.ఇ. అంటే మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్. ఇవి వస్తువులు మరియు వస్తువులను ఉత్పత్తి చేసే ప్రాసెస్ చేసే మరియు సంరక్షించే వ్యాపారాలు.
- ❋ ప్లాంట్ మరియు మెషినరీలో తయారీ లేదా సేవా సంస్థల కోసం పరికరాలు అలాగే వార్షిక టర్నోవర్ ఆధారంగా ఇవి విస్తృతంగా వర్గీకరించబడ్డాయి.
- ❋ 2007లో చిన్నతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ మరియు వ్యవసాయ, గ్రామీణ పరిశ్రమల మంత్రిత్వశాఖ కలిసి మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వశాఖగా ఏర్పడ్డాయి.
- ❋ ఈ మంత్రిత్వశాఖ ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు ఇవ్వడం మరియు వారి వృద్ధికి సహాయం చేయడానికి విధానాలను రూపొందించడం, వాటి కార్యక్రమాలను సులభతరం చేసి వాటి అమలును పర్యవేక్షణ చేస్తుంది.
- ❋ భారత ఆర్థిక వ్యవస్థలో ఎమ్ఎస్ఎమ్ఇ రంగం కీలకమైన భాగం. ఎమ్ఎస్ఎమ్ఇల మంత్రిత్వశాఖ ప్రకారం దేశంలో 63 మిలియన్లకు పైగా ఎమ్ఎస్ఎమ్ఇలు ఉన్నాయి. 113 మిలియన్ల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఇది దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 40%.
- ❋ ఎమ్ఎస్ఎమ్ఇలు భారతదేశ జిడిపిలో 30% మరియు దాని తయారీ ఉత్పత్తిలో 45%వాటాను అందిస్తున్నాయి.
- ❋ ప్రపంచం ప్రతి సంవత్సరం జూన్ 27న ఎమ్ఎస్ఎమ్ఇ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాల సహకారాన్ని మెరుగుపరచడానికి ఐక్యరాజ్యసమితి ఈ రోజును సూక్ష్మ-చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఇ) దినంగా ప్రకటించింది.
- ❋ యుఎన్ ప్రకారం, ఎమ్ఎస్ఎమ్ఇలు ప్రపంచ వ్యాప్తంగా 70% ఉపాధితో సహా 90% వ్యాపారాలకు మరియు 50% జిడిపికి తోడ్పడుతున్నాయి.
- ❋ ఎమ్ఎస్ఎమ్ఇ దినోత్సవం 2024 యొక్క థీమ్ బహుళ సంక్షోబాల సమయాల్లో స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి మరియు పేదరికాన్ని నిర్మూలించడానికి సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శక్తి మరియు స్థితిస్థాపకతను పెంచడం.

**చిన్నతరహా పరిశ్రమలు - వివిధ సంస్థలు, కమిటీలు :**

1) **నేషనల్‌స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ (ఎన్‌యస్ఐసి):** ఎన్‌యస్ఐసిని చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం 1955లో స్థాపించబడిన మినీ రత్న ప్రభుత్వ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

**లక్ష్యం** : మార్కెటింగ్, సాంకేతికత, ఫైనాన్స్ మరియు ఇతర సేవలతో కూడిన సమీకృత మద్ధతు సేవలను అందించడం ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించడం.

2) **ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) :**
(ఖాదీ & విలేజ్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్)

- ❋ ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) అనేది ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ చట్టం 1956 ప్రకారం ఏప్రిల్ 1957లో భారత ప్రభుత్వంచే స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ క్రింద పనిచేసే అత్యున్నత సంస్థ.
  కంపెనీ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది. ప్రాంతీయ కార్యాలయాలు ఢిల్లీ, భోపాల్, బెంగుళూరు, కోల్‌కత్తా, ముంబై మరియు గౌహతిలో ఉన్నాయి.
- ❋ జోనల్ కార్యాలయాలతో పాటు, దేశవ్యాప్తంగా 29 అదనపు కార్యాలయాలు ఉన్నాయి.
- ❋ ఖాదీ అనే పదం మహాత్మాగాంధీ స్వదేశీ ఉద్యమం నుండి వచ్చింది. ఇది 1920లో చేతితో నేసిన మరియు ఇంటిలో నేసిన బట్టల వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది బ్రిటీష్ వస్తువులకు వ్యతిరేకంగా తెలుపబడే నిరసన మరియు పద్ధతి యొక్క సరళత.
- ❋ ఖాదీ అనేది గ్రామీణ భారతదేశంలో ఒక విలక్షణమైన పరికరం అయిన చరఖాతో తయారు చేయబడిన చేతితో నేసిన వస్త్రం.
- ❋ కెవిఐసి అనేది, ఎమ్‌యస్ఎమ్ఇలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను అమలు చేసే సంస్థ.
- ❋ కెవిఐసి ఆధ్వర్యంలో పిఎమ్ఆర్‌వై మరియు ఆర్ఇజిపి పథకాలను ఎమ్ఎస్ఎమ్ఇ శాఖ 1995 నుండి అమలు చేస్తుంది.
- ❋ పిఎమ్ఆర్‌వై మరియు ఆర్ఇజిపి పథకాలను విలీనం చేసి ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎమ్ఇజిపి)ను ఏర్పాటు చేసి 2008 నుండి అమలు చేస్తున్నారు.

3) **స్టాండ్ అప్ ఇండియా :**

- ❋ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం అంకుర్ పరిశ్రమలను (స్టార్టప్) ప్రోత్సహించడానికి 'స్టాండ్ అప్ ఇండియా' పథకాన్ని 2016, ఏప్రిల్ 5న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించినది.
- ❋ ఈ పథకం ద్వారా యస్‌సి, యస్‌టి వర్గాలలోని మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం జరుగుతుంది.
- ❋ ఈ పథకం క్రింద రూ. 10 లక్షల నుండి ఒక కోటి రూపాయల వరకు హామీ లేని ఋణాలను అందిస్తారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**పెదకాకాని మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకాకానిలో పదహారో నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం పెను ప్రమాదం తృటిలో తప్పింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు సబ్ జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగామ సురేష్ పరామర్శించి తిరిగి తాడేపల్లి వెళ్లిన తర్వాత విధులు ముగించుకొని తాడేపల్లి నుంచి గుంటూరు వస్తున్న మాజీ సీఎం కాన్వాయ్ పదిమంది రోప్ పార్టీ కానిస్టేబుల్ లతో కూడిన జీపు వెనకటైరు పగిలిపోవడంతో వారు ప్రయాణిస్తున్న జీపు అదుపు తప్పి విజయవాడ నుండి గుంటూరు వైపు వస్తున్న టాటా ఏసీ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది ఈ ఘటనలో టాటా ఏసీ వాహనం రోడ్డుకు ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను ఢీ కొట్టి సర్వీస్ రోడ్లోకి పల్టీలు కొట్టింది ఈ ప్రమాదంలో టాటా ఏసీ వాహనం డ్రైవర్ శ్రీను కు స్వల్ప గాయాలయ్యాయి టైరు పగిలి అతివేగంలో ఉన్న మాజీ సీఎం కాన్వాయ్ వాహనం టాటా ఏసీ ని ఢీకొట్టకపోయినట్లయితే అది నేరుగా సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న పెద్ద గుంతలో పడి అందులో ప్రయాణిస్తున్న పదిమందికి ప్రాణాపాయం కలిగి ఉండేదని పోలీసులు తెలిపారు అదృష్టవశాత్తు పెను ప్రమాదం తృటిలో తప్పింది వెంటనే క్షేత్రగాత్రుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సేవకు మరోపేరు, హార్వెస్ట్ ఇండియా




**తెనాలి రూరల్ న్యూస్ :** బాధితులను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల మధ్య ఉండి బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు కొల్లి పర మండలం అన్నవరపు లంకలో బుధవారం హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో వరద బాధితులకు వంట సామాగ్రి దోమతెరలు రగ్గులు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు గత పది రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టరేట్లో ఉండి ప్రతినిత్యం ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను అందిస్తున్నారని చెప్పారు నష్టపోయిన వారిని ఆదుకోవడమే ఆయన ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు హార్వెస్ట్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పంపిణీ కార్యక్రమం చాలా బాగుందని ప్రశంసించారు జడ్పీ చైర్మన్ హెని క్రిస్టిన మాట్లాడుతూ బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోలేకపోయినా తమకున్న దాంట్లో బాధితులను ఆదుకోవాలనే ఆలోచనతో ఈ పంపిణీ చేపట్టామని చెప్పారు ఎప్పుడూ ప్రకృతి విపత్తు లు సంభవించిన తమ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వరద బాధితుల కోసం నిర్విరామంగా పనిచేస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు వంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు పంట నష్టం వేసే అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా దోమ తెరలు రగ్గులు వంట సామాగ్రిని పంపిణీ చేశారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ సుద్ద పల్లి నాగరాజు పరుచూరి రమ్య తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు రాతలతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు




తాడికొండ, మేజర్ న్యూస్ : అసత్య వార్తలు ఖండించిన తెదేపా సీనియర్ నాయకులు వాసిరెడ్డి జయరామయ్య. ఆయన బుధవారం తెదేపా నాయకులతో కలిసి పత్రిక సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పత్రికలో మంగళవారం నాడు "వరదలు తగ్గిన దారిద్ర్యం తీరలేదు" అనే శీర్షిక ప్రచురితమైనది. వార్తకు స్పందించి స్థానిక నాయకులు తాడికొండ – కంతేరు మధ్య ఉన్న రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేశారని పత్రికలో ప్రచురించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ కనీసం తొంగి కూడా చూడలేదని రాశారన్నారు. ఇది యదార్థం కాదని అధిక వర్షం వలన రోడ్డు దెబ్బతిన్న తరువాత సెప్టెంబర్ 4వ తేదీన తెనాలి శ్రావణ్ కుమార్ జిల్లా రోడ్డులు, భవనాల శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఆఫీసులో సమీక్ష నిర్వహించి వారిని క్షేత్రస్థాయి పరిశీలనకు పంపి త్వరితగతిన చర్యలు చేపట్టమని ఆదేశాలు జారీ చేశారన్నారు. పిమ్మట అధికారులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించి త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ కు తెలిపినట్లు ఆయన అన్నారు. పిమ్మట 2 రోజులు అధికంగా వర్షాలు పడటం వలన పనికి అంతరాయం ఏర్పడిందని అయినా కూడా ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆర్ అండ్ బి అధికారులకు, మైనింగ్ అధికారులకు, టోల్ అధికారులకు మరియు క్రషర్ యజమానులతో చర్చించి వెట్ మిక్స్ మరియు పెద్ద గుండురాయిని పంపి తాడికొండ రోడ్డును సరి చేయవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు. తాడికొండ – నిడమర్రు రోడ్డులో గల గిర్నాలగుంట దగ్గర ఉన్నటువంటి గళ్ళను సరిచేసి రోడ్డులను స్థానిక నాయకుల పర్యవేక్షణలో వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలుగుకుండా శుభ్రం చేయడం జరిగింది. ఇది యదార్థం అయితే ఈ విషయాన్ని జగన్ పత్రిక తప్పుగా ప్రచురించి అబద్ధాలతో జీవిస్తూ ప్రజలని తప్పుదోవ పట్టించాలని చూస్తుంది. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలలో నిత్యము స్థానిక శాసనసభ్యులు నిద్రాహారాలు మాని కష్టపడి పనిచేసిన కూడా ఈ విధమైన తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు. కాబట్టి దీనిని తెలుగుదేశం పార్టీ ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. పత్రికా సమావేశంలో టిడిపి నాయకులు బండ్ల కోటేశ్వరరావు, కర్రీ పాలుబాబు, మల్లవరపు ఇమ్మానుయేలు, బొల్లా విజయరావు, శిఖ శంకర్రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉద్దండరాయుని పాలెం లంకలో నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన మాజీ మంత్రి డొక్కా...



**తుళ్లూరు మేజర్ న్యూస్.** రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం గ్రామంలో వరదకు నిరాశ్రయులైన కుటుంబాలకు మాజీ మంత్రి డొక్కా మాణిక్ వరప్రసాద్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు బుధవారం ఉద్ధండరాయునిపాలెం లంక గ్రామాల ప్రాంత ప్రజలను క్షేమ సమాజాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా 160 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తుళ్లూరు మండలంలోని లంక ప్రాంతం నివాసులకు వరద వల్ల ప్రతి సారి నష్టం కలుగుతుంది అని ఈ ప్రాంత ప్రజల కష్టాలను ప్రస్తుతం ఉన్న సమస్యలనుఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంతో చర్చించి ఈ ప్రాంతంలో శాశ్వత గృహ నిర్మాణాలు జరిగే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని టిడిపి నేత డొక్కా మాణిక్య వరప్రసాద్ హామీనిచ్చారు అదేవిధంగా వరదలు సంభవించినప్పుడు భృతి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆ విధంగా ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాంత ప్రజల సమస్యలను తీసుకెళ్తానన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు వైసీపీ దూరంగా ఉందని అమరావతి ముంపు ప్రాంతం అనే దుష్ప్రచారం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రజలకుప్రజలకు జగన్మోహన్ రెడ్డి ఏమి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నారు.మళ్ళీ అధికారం లోకి వస్తే.. అక్రమ కేసులు పెడతారా ,అధికారం లో వున్నపుడు తప్పుడు కేసులు చాలా పెట్టారు .జగన్ మోహన్ రెడ్డి ని చూసి టెర్రరిస్ట్ లు కూడా... మేము అధికారలోకి వస్తాం అనేలా.. మాట్లాడారు. ఏ పార్టీ అయినా రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాలి అని హితవు పలికారు.హింసను ప్రేరేపిస్తే వైసీపీ పార్టీని ఎన్నికల కమిషన్ రద్దు చేస్తుందిఅని తెలిపారు ,హిస్టరికల్, బుద్దిస్ట్ టూరిజం లాగ...డార్క్ టూరిజం ఏర్పాటు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో భోగినేని అప్పారావు జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ రాజకీయ నేతలా ప్రవర్తించాలి

## విలేకరుల సమావేశంలో మాట్లాడిన గాదే, బోనబోయిన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఇప్పటికైనా వైసిపి అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాపారస్తులడిలా కాకుండా రాజకీయ నాయకుడు లాగా ప్రవర్తిస్తే బాగుంటుంది.: గాదె, బోనబోయిన బుధవారం జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు గారు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారి గుంటూరు జిల్లా పర్యటన అనగానే నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించడానికి వస్తున్నారామో అనుకున్నామని, కానీ ఆయన వచ్చి సబ్ జైల్ దగ్గర ప్రత్యక్షమయ్యారని అన్నారు. జగన్ గారు తన మాజీ ముఖ్యమంత్రి అనే విషయం మరిచిపోయి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఎటువంటి వ్యక్తులను పరామర్శించాలో కూడా తెలియని వ్యక్తి జగన్ అని తెలియజేశారు. అలాగే మాట్లాడితే దళిత ఎంపీ అని మాట్లాడిన జగన్ కి, ఎంపీగా ఎన్నికైన తర్వాత దళిత ఎంపీ, ఓసి ఎంపీ అనే తేడాలు ఉండవని, అది జగన్ తెలుసుకోవాలని సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, నదికి, కాలువకి, డ్రెయిన్ కి తేడా తెలియని వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా పనిచేశాడో అర్థం కావడం లేదని అన్నారు. జగన్ ఏం మాట్లాడుతున్నాడో, అసలు మనిషి కాదో అర్థం కావడం లేదని ఎద్దేవ చేశారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పరిస్థితిని చూసి చలించిపోయి నష్టపోయిన ప్రతి గ్రామానికి లక్ష రూపాయలు అనగా 400 గ్రామాలకు నాలుగు కోట్ల రూపాయలు, అలాగే రెండు తెలుగు రాష్ట్రాలకి కోటి రూపాయలు చొప్పున అందజేసిన విషయం గుర్తు చేశారు. అలాంటిది వైసీపీ నాయకులు గానీ, జగన్ గాని ఇంతవరకు ప్రజలకు ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలా లేదని అలాంటి వీళ్లు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని, ధర్నా చేయడానికి వెళితే అక్కడ తోపులాటలో రాళ్లు పడ్డాయని సమర్థించుకోవాలనుకోవడం వారి అసమర్థత అని అన్నారు. అలాగే నదిలో కొట్టుకు వచ్చిన పడవలకి జగన్ ప్రభుత్వం లో స్కూళ్ళకి, ప్రభుత్వ కార్యాలయాలకు వేసుకున్న రంగులు మాదిరిగానే పడవలకు రంగులు వేసుకున్న విషయం స్పష్టంగా కనబడుతున్నాయని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి నోటికి చావులు, డబ్బు తప్ప ఇంకోటి తెలియదని ఎద్దేవా చేశారు. అలాగే తప్పు చేసిన వారిని ఎవర్ని కూటమి ప్రభుత్వ విడిచిపెట్టదని, జగన్మోహన్ రెడ్డి గారు జైల్లో ఉన్న వారిని పరామర్శించడానికి టైం టేబుల్ వేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు వ్యాపారస్తుల కాకుండా, రాజకీయ నాయకుల ప్రవర్తించాలని ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడుతుందని, ప్రతి ఒక్కరికి ధైర్యం నింపేలా ఈ విపత్కర పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం కలిసి వీలైనంత త్వరగా పరిస్థితిని చక్కదిద్దారు అని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ జరుగుతున్న పరిణామాలని గమనిస్తున్నారని, గతంలో కూడా ఇదే మాదిరిగా చేసిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మారాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి నాయకుడైన జగన్మోహన్ రెడ్డి కి 10 నిమిషాల పాటు రైతులను పరామర్శించడానికి సమయం లేదని, కానీ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి ప్రెస్ మందు కొచ్చి 45 నిమిషాల పాటు సమయం కేటాయించారని ఎద్దేవ చేశారు. వంద రూపాయలు కూడా సహాయం చేయని ఈ వైసీపీ నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే కనీస అర్హత లేదని అన్నారు. గతంలో కూడా ఇదే మాదిరిగా మాచర్లలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే %వఙు% లను పగలగొడితే, దొంగ ఓట్లు వేస్తుంటే ఈవీఎంలు పగలగొట్టారని వారి నాయకులను సమర్థించే విఫల ప్రయత్నం జగన్ రెడ్డి చేశారని విమర్శించారు. అదే మాదిరిగా ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంపై వారి కార్యకర్తలు నాయకులు ధర్నా చేయడానికి వెళ్తే తోపులాటలో రాళ్లు పడ్డాయి అనటం జగన్ రెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని తెలియజేశారు. జగన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో కూడా అతనికి కనీస అవగాహన లేదని ఎద్దేవ చేశారు. అలాగే పవన్ కళ్యాణ్ కూడా పరిస్థితిని చూసి చలించిపోయి ఆయన సొంత సంపాదన నుంచి ఆర్థిక సాయం చేసిన విషయం రాష్ట్ర ప్రజలందరూ చూశారని తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల ఏలేరు వాగు పొంగితే, అక్కడికి పవన్ కళ్యాణ్ గారు స్వయంగా వెళ్లి ముంపు గురైన గ్రామాల సందర్శించి, వారిలో ధైర్యం నింపి కాకినాడ కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి సూచనలు చేసిన విషయం గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు గుంటూరు పర్యటనలో గుంటూరు ప్రజలను ట్రాఫిక్ కష్టాలకు గురి చేయడం, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప మరే ఉపయోగం లేదని తెలియజేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బాధ్యత గల నాయకుల్లాగా ప్రవర్తించాలని సూచించారు. తప్పు చేసిన ప్రతి నాయకుడిని శిక్షిస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ గారు ఉన్న ఈ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన ఈ విపత్తుల సమర్థవంతంగా ఎదుర్కొందని, చివరికి ఇళ్లల్లో నీరు చేరి ప్రజల బైకులు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోతే, వాటిని రిపేర్ చేయడానికి అయ్యా ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తుంది అని తెలియజేయడం, ఈ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. మరలా వచ్చేది కూటమి ప్రభుత్వమేనని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వైసిపికి ఇంకో అవకాశం ఇచ్చే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, కృష్ణ పెన్న మహిళ రీజినల్ కోఆర్డినేటర్ కమిటీ మెంబర్ పాకనాటి రమాదేవి, 47వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, ఎడ్ల వెంకటేశ్వరరావు, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.